# గోప్యత మరియు భద్రత

మనం తరచుగా పేర్లు, స్థానాలు మరియు పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకుంటాము, కానీ మనం జాగ్రత్తగా లేకుంటే దీనిని ఇతరులు యాక్సెస్ చేయవచ్చు. ఆన్‌లైన్ గోప్యత అంటే మన సమాచారాన్ని ఎవరు చూస్తారో నియంత్రించడం, భద్రత అంటే దానిని హ్యాకర్లు నుండి మరియు దుర్వినియోగం నుండి రక్షించడం. మీ ముందు తలుపు లాక్ చేయడం మాదిరిగానే, ఆన్‌లైన్ గోప్యత మరియు భద్రతా చర్యలు మీ డిజిటల్ జీవితాన్ని సురక్షితంగా ఉంచడంలో సహాయపడతాయి.


**క్రింద పంచుకున్న సృష్టి రోజువారీ అలవాట్లు ఆమెను సురక్షితంగా ఉంచుతాయి. ఏవి భద్రతా చర్యలు మరియు ఏవి గోప్యతా చర్యలు? రెండూ ఏవి?**

బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తిగత సంభాషణలు ఉండకుండుట.

ఆమె భావాల డైరీని దూరంగా ఉంచడం.

యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడం.

తెలియని వైఫై నెట్‌వర్క్‌లను ఉపయోగించకుండా ఉండటం.



ఆమె బ్యాంక్ ఖాతా పిన్‌ను కవర్ చేయడం.

వ్యక్తిగత అప్డేట్ల కోసం ప్రత్యేక, స్నేహితులకు మాత్రమే అందుబాటులో ఉండే ఖాతాను ఓపెన్ చేయడం.

**మీరు కొత్త ఇమెయిల్ IDని క్రియేట్ చేస్తున్నారు. క్రింద ఇచ్చిన మార్గదర్శకాలను ఉపయోగించి మీరు దృఢమైన పాస్‌వర్డ్‌ను క్రియేట్ చేయగలరా?**

- <u>అక్షరాల మిశ్రమాన్ని ఉపయోగించండి</u>: పెద్ద అక్షరాలు మరియు చిన్న అక్షరాలు, సంఖ్యలు మరియు ప్రత్యేక చిహ్నాలను (ఉదా., @, #, $, !) చేర్చండి. దీని వలన హ్యాకర్లు ఊహించడం కష్టమవుతుంది.
- <u>దీన్ని పొడవుగా చేయండి</u>: కనీసం 8-12 అక్షరాలను లక్ష్యంగా చేసుకోండి. పాస్‌వర్డ్ ఎంత పొడవుగా ఉంటే, అది అంత సురక్షితంగా ఉంటుంది.
- <u>సాధారణ పదాలు మరియు పదబంధాలను నివారించండి</u>: "PASSWORD" లేదా మీ పేరు వంటి సులభంగా ఊహించగల పదాలను ఉపయోగించవద్దు. మీ పుట్టినరోజు లేదా పెంపుడు జంతువు పేరు వంటి స్పష్టమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించకుండా ఉండండి.
- <u>వేర్వేరు ఖాతాలకు ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి</u>: అనేక సైట్‌లలో ఒకే పాస్‌వర్డ్‌ను తిరిగి ఉపయోగించవద్దు. ఒక ఖాతా హ్యాక్ అయితే, ఇతర ఖాతాలు కూడా హాని కలిగి ఉంటారు.

పాస్‌వర్డ్‌ను ఎంటర్ చేయండి.



1.UNESCO. (2022). Minding the data: Protecting learners' privacy and security. unesdoc.unesco.org.

# టు ఫ్యాక్టర్ అతంటికేషన్



టు ఫ్యాక్టర్ అతంటికేషన్ అనేది మీ ఖాతాకు అదనపు భద్రతా పొర. అనేక ప్రసిద్ధ ప్లాట్‌ఫామ్‌లు దీని వాడకాన్ని సిఫార్సు చేస్తాయి. మీ ఖాతాకు ఈ ఫీచర్ ఆన్ చేసినప్పుడు, లాగిన్ అవ్వడానికి మీ పాస్‌వర్డ్‌ను అందించిన తర్వాత, అదనపు ధృవీకరణ అవసరం. సాధారణంగా, ఇది మీ వ్యక్తిగత మొబైల్ నంబర్‌కు పంపే కోడ్, ఇది వన్-టైమ్ పాస్‌వర్డ్ (OTP)గా పనిచేస్తుంది. అంటే ఇది కొన్ని నిమిషాలు మాత్రమే చెల్లుతుంది మరియు ఒకసారి మాత్రమే ఉపయోగపడుతుంది. మీరు తదుపరిసారి లాగిన్ అయినప్పుడు కొత్త పాస్‌వర్డ్ అవసరం అవుతుంది.

(I) మీరు టు ఫ్యాక్టర్ అతంటికేషన్ను ఎందుకు ప్రారంభించాలి? దయచేసి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

a) ఇది ప్రతి వారం మీ పాస్‌వర్డ్‌ను ఆటోమేటిక్గా అప్డేట్ చేస్తుంది.

b) ఇది మీ పాస్‌వర్డ్ మరియు రెండవ రకమైన ధృవీకరణ రెండింటినీ అవసరం చేయడం ద్వారా అదనపు భద్రతా పొరను జోడిస్తుంది.

c) ఇది మిమ్మల్ని మళ్లీ లాగిన్ చేయాల్సిన అవసరం లేకుండా నిరోధిస్తుంది.

(II) టు ఫ్యాక్టర్ అతంటికేషన్లో ఉపయోగించే కొన్ని సాధారణ ధృవీకరణ పద్ధతులు ఏమిటి? (వర్తించేవన్నీ చెక్ చేయండి.)

ఎ) మీ మొబైల్ ఫోన్‌కు టెక్స్ట్ లేదా యాప్ ద్వారా పంపిన కోడ్.

బి) వేలిముద్ర స్కాన్.

సి) మీ ఇంటి చిరునామా.

డి) మీ పాస్‌వర్డ్ అడుగుతున్న ఇమెయిల్.



# ప్లాట్‌ఫామ్‌లలో గోప్యత

amazon future engineer

సూపర్! మీ ఖాతాలలో భద్రతను ఎలా మెరుగుపరచాలో ఇప్పుడు మీకు తెలుసు. మీ గోప్యతను కాపాడుకోవడానికి మీకు ఉన్న వివిధ ఎంపికల గురించి తెలుసుకుందాం.



**మీ ఖాతాను ఎవరు చూడాలో నియంత్రించాలనుకుంటున్నారా?**

ఖాతా సెట్టింగ్‌లు > గోప్యతకు వెళ్లండి, ఇక్కడ మీరు ఉపయోగించే ప్లాట్‌ఫామ్‌ను బట్టి మీ ఖాతాను ప్రైవేట్‌గా చేయడానికి లేదా మీ ప్రొఫైల్‌ను లాక్ చేయడానికి ఎంపికలను చూడవచ్చు!

**మీ ప్రొఫైల్ సమాచారాన్ని కొంతమంది వ్యక్తులు మాత్రమే చూడాలనుకుంటున్నారా?**

మీ ప్రొఫైల్‌లోని నిర్దిష్ట భాగాలను, మీ ప్రొఫైల్ ఫోటో మరియు మీ గురించి విభాగాన్ని ఎవరు చూడవచ్చో మీ ప్రాధాన్యతలను ఎంచుకోవడానికి సెట్టింగ్‌లు > గోప్యత/ప్రేక్షకుల సెట్టింగ్‌లకు వెళ్లండి.

**మీ పోస్ట్‌లు మరియు కథనాలను ఎవరు చూడవచ్చో నియంత్రించాలనుకుంటున్నారా?**

మీ కథనాలు, పోస్ట్‌లు మరియు ప్రత్యక్ష ప్రసారాలను ఎవరు చూడవచ్చో ఎంచుకోవడానికి సెట్టింగ్‌లు > గోప్యత/ప్రేక్షకుల సెట్టింగ్‌లను మెయింటెయిన్ చేయండి/దాచుకొండి కి వెళ్లండి.



**మీరు ఎక్కడ ట్యాగ్ చేయబడ్డారో నియంత్రించాలనుకుంటున్నారా?**

వారి పోస్ట్‌లలో మిమ్మల్ని ఎవరు ట్యాగ్ చేయవచ్చో నిర్ణయించడానికి సెట్టింగ్‌లు > ప్రొఫైల్ మరియు ట్యాగింగ్/ట్యాగ్‌లు మరియు ప్రస్తావనలను వెతకండి.

**ఎవరు మీకు కాల్ చేయవచ్చు, మెసేజ్ పంపవచ్చు లేదా సంప్రదించవచ్చు అనే వాటిని నియంత్రించాలనుకుంటున్నారా?**

ప్రతి రకమైన కమ్యూనికేషన్‌కు మీ ప్రాధాన్యతలను సెట్ చేయడానికి సెట్టింగ్‌ల కింద మెసేజ్లు, కాల్‌లు లేదా కథన ప్రత్యుత్తరాల ద్వారా మిమ్మల్ని ఎవరు సంప్రదించవచ్చో గోప్యతా నియంత్రణ కొరకు చూడండి.

# ప్లాట్‌ఫామ్‌లపై గోప్యత

amazon future engineer



మీ గోప్యతా సెట్టింగ్‌లను మెరుగుపరచాలనుకుంటున్నారా? అధునాతన ఎంపికలను ఉపయోగించండి!

<u>వ్యాఖ్యలలో పదాలను ఫిల్టర్ చేయండి:</u> ఇది ప్రతికూల లేదా ద్వేషపూరిత వ్యాఖ్యల నుండి దూరంగా ఉండటానికి మీకు సహాయపడుతుంది.

<u>మెసేజ్లలో వ్యక్తులు మీ కథనాలను పంచుకోవచ్చో లేదో నిర్ణయించుకోండి:</u> ఇది మీ కంటెంట్‌ను షేర్ చేయడం గురించి నియమాలను చురుకుగా సెట్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

<u>పరస్పర చర్యలను పరిమితం చేయండి లేదా వదిలేయండి:</u> మిమ్మల్ని ఇబ్బంది పెట్టే కొంతమంది వ్యక్తుల నుండి వ్యాఖ్యలు, మెసేజ్లు, ట్యాగ్‌లు మరియు ప్రత్యుత్తరాలను తాత్కాలికంగా పరిమితం చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

<u>మీరు ఆన్‌లైన్‌లో ఉన్నారని ఎవరు తెలుసుకోవచ్చో పరిమితం చేయండి:</u> ఇది మీకు నచ్చిన ప్లాట్‌ఫామ్‌లలో ఇతరులకు తెలియకుండా సమయం గడపడానికి మీకు సహాయపడుతుంది.

<u>రీసిపీయంట్లను చదవండి:</u> వీటిని ఆన్ చేయడం లేదా ఆఫ్ చేయడం వలన మీరు వారి మెసేజ్ తెరిచారని ఇతరులు తెలుసుకుంటారో లేదో నిర్ణయించుకోవడంలో మీకు సహాయపడుతుంది.

<u>మిమ్మల్ని వెతకడం మరియు కనెక్ట్ చేయడం:</u> ఇది మిమ్మల్ని ఎవరు సెర్చ్ చేయవచ్చు మరియు మీ ప్రొఫైల్‌ను వెతకవచ్చో లేదా సోషల్ మీడియాలో మీతో కనెక్ట్ అవ్వవచ్చో ఎంచుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.



గుర్తుంచుకోండి, మీరు మాత్రమే మీ డిజిటల్ విధులను నిర్ణయించగలరు! ఈ గోప్యతా సెట్టింగ్‌లలో ఏది మీరు ఆన్‌లైన్‌లో సురక్షితంగా మరియు స్వేచ్ఛగా ఉండటానికి సహాయపడుతుంది?


**చిట్కా!**

గోప్యతా సెట్టింగ్‌లు నిరంతరం అభివృద్ధి చెందుతున్నాయి, ఎందుకంటే వివిధ ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారులు ఆన్‌లైన్‌లో వారి అనుభవాన్ని నియంత్రించడానికి మరియు వారి శ్రేయస్సును నిర్ధారించడానికి కొత్త మార్గాలను అందించడానికి ప్రయత్నిస్తాయి. మీ వద్ద ఉన్న మరిన్ని టూల్స్ గురించి తెలుసుకోవడానికి, ప్రతి నెలకు ఒకసారి మీ అన్ని ఖాతాలలో గోప్యతా సెట్టింగ్‌లను చూడండి!

# గేమింగ్‌లో గోప్యత

amazon future engineer

ఇప్పుడు మీరు సోషల్ మీడియాలో గోప్యతా సెట్టింగ్‌ల గురించి తెలుసుకున్నారు కాబట్టి, గేమింగ్‌లో గోప్యతా సెట్టింగ్‌లను చూద్దాం! గోప్యతా లక్షణాన్ని దాని ఉద్దేశ్యంతో సరిపోల్చండి!






| | |
|---|---|
| (i) బ్లాక్ ప్లేయర్ | మీ స్నేహితుల లిస్ట్లోని వ్యక్తులను మాత్రమే మిమ్మల్ని గేమ్‌లకు ఆహ్వానించడానికి లేదా మీకు మెసేజ్ పంపడానికి అనుమతిస్తుంది. |
| (ii) మ్యూట్ ప్లేయర్ | ఒక నిర్దిష్ట ఆటగాడు గేమ్‌లో మీ ప్రొఫైల్‌ను సంప్రదించకుండా లేదా చూడకుండా నిరోధిస్తుంది. |
| (iii) ప్రైవేట్ ప్రొఫైల్ | వాయిస్ లేదా టెక్స్ట్ చాట్ ద్వారా ఆటగాడు మీతో మాట్లాడకుండా ఆపుతుంది. |
| (iv) రిపోర్ట్ ప్లేయర్ | మరొక ఆటగాడి అనుచితమైన లేదా హానికరమైన ప్రవర్తన గురించి గేమ్ మోడరేటర్‌లను హెచ్చరిస్తుంది. |
| (v) ఫ్రెండ్స్ ఓన్లీ ఇన్విటేషన్ | మీ వ్యక్తిగత సమాచారం, విజయాలు మరియు కార్యాచరణను ఎవరు వీక్షించవచ్చో చేయడం పరిమితం చేస్తుంది. |

# ఆన్సర్ కీ

## గోప్యత మరియు భద్రత

బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తిగత సంభాషణలు ఉండకుండడం. (గోప్యతా చర్య)


యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడం. (భద్రతా చర్య)

ఆమె భావాల డైరీని దూరంగా ఉంచడం. (గోప్యతా చర్య)

తెలియని వైఫై నెట్‌వర్క్‌లను ఉపయోగించకుండడం. (భద్రతా చర్య)

ఆమె బ్యాంక్ ఖాతా పిన్‌ను కవర్ చేయడం. (రెండూ)

వ్యక్తిగత అప్డేట్ల కోసం ప్రత్యేక, స్నేహితులకు మాత్రమే ఖాతాను ఉపయోగించడం. (రెండూ)



## టు ఫ్యాక్టర్ అతంటికేషన్

(I) - b) ఇది మీ పాస్‌వర్డ్ మరియు రెండవ రకమైన ధృవీకరణ రెండింటినీ అవసరం చేయడం ద్వారా అదనపు భద్రతా పొరను జోడిస్తుంది.

(II) - a) టెక్స్ట్ లేదా యాప్ ద్వారా మీ మొబైల్ ఫోన్‌కు పంపిన కోడ్.

b) వేలిముద్ర స్కాన్.

d) మీ పాస్‌వర్డ్ కు అడుగుతున్న ఇమెయిల్.



## గేమింగ్‌లో గోప్యత

(i) - B)
(ii) - C)
(iii) - E)
(iv) - D)
(v) - A)

